క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం ఘన నివాళులర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మండల అంబేడ్కర్ సంఘ కార్యదర్శి అక్కురాడ సురేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి అప్పలస్వామి, బొడ్డు అప్పన్న, నూక సత్యరాజ్, సుంకరి జనార్ధన, బమ్మిడి శ్రీనివాస్, వాన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు



సర్వే ప్రారంభిస్తున్న దృశ్యం

పలాస: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర భూసర్వేతో రైతులకు మేలు జరుగుతుందని అధికారులు అన్నారు. మండలంలో కేదారిపురం పంచాయతీ పరిధిలోని గంగువాడ గ్రామంలో డ్రోన్‌తో సర్వేను బుధవారం ప్రారంభించారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శి నందిగం పాల్గుణరావు, ఉప సర్పంచ్ పోతురాజు, ఆసపాన చిన్న, గణపతి, సంతు తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: మండలంలోని లండారపుట్టుగ గ్రామానికి చెందిన నర్తు కుమారి ఇటీవల మృతి చెందింది. దీంతో ఆ కుటుంబానికి మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను ఆమె భర్త చంద్రయ్యకు ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతులమీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఇంటి పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వైఎస్సార్ బీమా అండగా నిలుస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న హెల్పింగ్ హాండ్స్ సభ్యులు

సంతబొమ్మాళి: మండలంలోని ఎం.నర్సాపురం గ్రామానికి చెందిన అవాళ లచ్చమ్మ కొద్ది రోజులుగా కేన్సర్‌తో బాధపడుతోంది. దీంతో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం మనబడి అసోసియేషన్ సభ్యులు వెంకట్, ఎన్ఆర్ఐ గోపాల్‌లు రూ.15 వేల ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. అలాగే కోటబొమ్మాళి రైల్వేస్టేషన్ సమీపంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని రేవతి కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో శస్త్రచికిత్సకు మనబడి అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎస్.కృష్ణంరావు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే సీతానగరానికి చెందిన బి.రామారావు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో కాపు గోదాయవలసకు చెందిన హెల్పింగ్ హాండ్స్ సంఘం సభ్యులు రూ.15 వేల నగదును అందజేశారు.

‘ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలి’



అవగాహన కల్పిస్తున్న విశ్రాంత అధ్యాపకుడు భాస్కరరావు

టెక్కలి: ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లిష్‌పై పట్టు సాధించాలని విశ్రాంత ఇంగ్లిష్ అధ్యాపకుడు ఎస్.భాస్కరరావు సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్‌పై బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైలుబండి.. ఖాళీ లేదండి!



కోణార్కు రైలులో కిందే నిద్రపోతున్న ప్రయాణిస్తున్న దృశ్యం



పలాస రైల్వేస్టేషన్‌లో నిరీక్షిస్తున్న ప్రయాణికులు



రెండు బోగీలను కలిపే ప్రదేశంలో నిద్రిస్తున్న ప్రయాణికుడు

ఓ వైపు వేసవి సెలవులు.. మరోవైపు పెళ్లిళ్ల హడావుడి..ఇంకోవైపు గ్రామదేవతల పండగల నేపథ్యంలో రైళ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లా మీదుగా రాకపోకలు జరుపుతున్న పలు ట్రైన్లు కిక్కిరిసి నడుస్తున్నాయి. కూర్చునేందుకు కుర్చీలు లేక, సాధారణ ప్రయాణానికి సరిపడా జనరల్ బోగీలు లేక చాలామంది కిందే కూర్చుని ప్రయాణాలు సాగిస్తున్నారు. పలాస రైల్వేస్టేషన్ ప్రాంతంలో కోణార్కు, ఈస్ట్‌కోస్టు, హౌరామెయిల్, ఫలక్‌నుమా వంటి సూపర్ ఫాస్టు రైళ్లు బుధవారం ఇలా రద్దీగా కనిపించాయి.

– కాశీబుగ్గ

ప్రతి కుటుంబంలో సంతోషాలు



ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- సోంపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం

సోంపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సచివాలయ వ్యవస్థతో గ్రామాల్లోనే సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలియజేశారు. నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉప సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ పొడుగు కామేష్, పార్టీ నాయకులు తోట ఢిల్లీరావు, బీన ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధిత చిన్నారికి సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

కంచిలి: మండలంలోని చిన్నశ్రీరాంపురం గ్రామానికి చెందిన కేన్సర్ బాధిత చిన్నారి లండ యోగేంద్ర వైద్యం కోసం జనసేన సేవా సమితి సభ్యులు రూ.13 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఈ మొత్తాన్ని గ్రామానికి చెందిన బ్రాంచి పోస్టు మాస్టర్ మాదిన రాజేశ్వరరావు చేతులమీదుగా బాలుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో రవి, కూర్మారావు, ప్రదీప్, సంతోష్, కార్తీక్, శివ తేజ, వినయ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు స్కాలర్ షిప్స్

ఇచ్ఛాపురం: ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో నియోజకవర్గంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ మంజూరు చేయనున్నట్లు సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల పూర్తిపేరు, మార్కుల జాబితా, తల్లి/తండ్రి పేరు, వృత్తి, గ్రామం, మండలం, ఫోన్ నంబర్లతో కూడిన పూర్తి వివరాలను 87906 38785 నంబర్‌కి వాట్సాప్ ద్వారా ఈనెల 15వ తేదీలోపు పంపించాలని సూచించారు. జిల్లాలోనే మొదటిసారిగా అవయవ దానం చేసిన సోంపేటకు చెందిన మళ్లారెడ్డి మోహన్, గిరిజా కల్యాణీల కుమారుడు కిరణ్‌చంద్ జ్ఞాపకార్థం స్కాలర్ షిప్స్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

‘రూ.16 వేల మద్దతు ధర ప్రకటించాలి’



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: ఉద్దానంలో జీడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, 80 కేజీల బస్తాకు రూ.16 వేల మద్దతు ధర ప్రకటించాలని పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు పత్రి దానేసు కోరారు. స్థానిక నైనానంద ఆశ్రమంలో పౌర హక్కుల సంఘం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీడి రైతులతో ప్రభుత్వం చర్చించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పిండి వెంకటరావు, టి.రామారావు, కార్యదర్శి సోమనాథం తదితరులు పాల్గొన్నారు.

వివాదాల్లేకుండా రీసర్వే పూర్తి చేయాలి

ఎల్.ఎన్.పేట: రైతుల మధ్య వివాదాల్లేకుండా భూముల రీసర్వేను పూర్తి చేయాలని తహసీల్దార్ బి.ఎస్.ఎస్.సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సర్వే సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర రీసర్వేను చేపట్టిందన్నారు. సర్వే సమయంలో రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే పూర్తి చేసిన రెవెన్యూ గ్రామాల్లో సరిహద్దుల గుర్తింపు పూర్తిచేయాలన్నారు.

ఉద్దానం అభివృద్ధి వేదిక వార్షికోత్సవం



జ్ఞాపికలతో ఉద్దానం ప్రాంత విద్యార్థులు, ఉపాధ్యాయులు

పలాస: మండలంలోని నీలావతి గ్రామంలో ఉద్దానం ప్రాంత అభివృద్ధి వేదిక 21వ వార్షికోత్సవం ఇసాకోటి జోగారావు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో వల్లభనారాయణ స్వామి టీమ్ రట్టి, చింతామణి టీమ్ కవిటి, భాస్కర్ మెమోరియల్ టీమ్ బేతాళపురంలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. అనంతరం ఇటీవల 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఉద్దానం ప్రాంతంలోని 12 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. అలాగే ఇటీవల నూతనంగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న వారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో కుత్తుమ ప్రకాశరావు, బత్తిన ఓంకార్, టి.వాసుదేవు, వినోద్, లింగమూర్తి, సుధాకర్, కృష్ణారావు, సీతారామ్మూర్తి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

• నిర్లక్ష్యం..!



ఏబీ రోడ్డుపై కనీస జాగ్రత్తలు లేకుండా గజాలతో వెళ్తున్న వాహనం

ఎల్.ఎన్.పేట: మండలంలోని అలికాం-బత్తిలి(ఏబీ) రోడ్డులో కనీస జాగ్రత్తలు పాటించకుండా నిర్మాణ సామగ్రి వాహనాలు ప్రయాణిస్తున్నాయి. భవన నిర్మాణాలకు ఉపయోగించే గజాలు తీసుకుని వస్తున్న వాహన యజమానులు, డ్రైవర్లు కనీస జాగ్రత్తలు పాటించటం లేదని పలువురు ద్విచక్ర వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గజాలను తీసుకువెళుతున్న వాహనాలకు వెనుక ఎరుపు రంగు క్లాత్ (జెండా)లను కట్టాల్సి ఉంది. గజాలు జారిపడకుండా గట్టిగా కట్టాల్సినప్పటికీ కనీస జాగ్రత్తలు పాటించటం లేదు. రోడ్డుపై మితిమీరిన వేగంతో వెళుతుండటంతో వెనుక వచ్చే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోల్లోను ప్రయాణించాలంటే భయమేస్తుందని వాహనదారులు చెబుతున్నారు. గజాలను తీసుకుని వెళుతున్న వాహనం సడన్‌గా ఆగితే వెనుక వస్తున్న వాహనదారులకు ప్రమాదం తప్పదని ఆందోళన చెందుతున్నారు. గజాల లోడుతో వెళుతున్న వాహనదారులు కనీస జాగ్రత్త తీసుకునేలా పోలీసులు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని పాత జాతీయ రహదారి నుంచి మహదేవిపురం కాళీమాత ఆలయం వరకు ఏఐఐబీ–1బీ నిధులు రూ.39 లక్షలతో నిర్మించే బీటీ రహదారికి, వంతెన రక్షణ గోడ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించి, పారదర్శకత కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమం తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వమిది అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ కేలండర్‌ను అమలు చేస్తూ, అనుకున్న సమయానికి లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రణాళికా సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు హనుమంతు వెంకటరావు దొర, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు తమ్మినేని శ్రావణి, వంక రాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వైస్ సర్పంచ్ టి.రామ్మూర్తి, డి.పాపాయ్య, కాటకాన మల్లేశ్వరరావు, టి.ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- ఊడికలపాడులో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: అభివృద్ధి, సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తెలియజేశారు. మండలంలోని చీపుర్లపాడు సచివాలయం పరిధి ఊడికిలపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజూబాయ్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు నేతింటి అప్పలస్వామి, నూక సత్యరాజ్, సుంకరి జనార్ధన, వాన ఆదినారాయణ, మెట్టు వాసు, కింజరాపు అప్పన్న, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, ఎస్.సురేష్, ఎంపీటీసీలు బొడ్డు అప్పన్న, వాన లక్ష్మి, బొడ్డు చెంచు, కాకి లక్ష్మణ, సింగూరు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ఉత్సవాలు నిర్వహించాలి

- సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



సమీక్ష నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి తదితరులు

టెక్కలి: ఈనెల 21వ తేదీ నుంచి 30 వరకు జరగనున్న పాతపట్నం నీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలను అధికార యంత్రాంగం సమన్వయంతో నిర్వహించాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి సూచించారు. ఉత్సవాల నిర్వాహణపై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికార యంత్రాంగంతో సమన్వయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్, వైద్యం, రవాణా ఇతర అంశాలకు అనుగుణంగా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ప్రో డిప్యూటీ కలెక్టర్ ఆంబ్రీష్‌తో పాటు ఉత్సవాల నిర్వాహణ కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

‘క్రీడా శిబిరాలు సక్రమంగా నిర్వహించాలి’



క్రీడాకారులతో మాట్లాడుతున్న సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు

టెక్కలి: వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సక్రమంగా నిర్వహించాలని సెట్‌శ్రీ సీఈవో ప్రసాదరావు సూచించారు. టెక్కలి మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న తైక్వాండో, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడా శిక్షణా శిబిరాలను బుధవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేవిధంగా నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరాల్లో క్రీడాకారులకు పూర్తిస్థాయిలో క్రీడా నైపుణ్యత అందజేయాలన్నారు. ఆయనతో పాటు క్రీడా నిర్వాహకులు బి.నారాయణరావు, ఎన్.శేఖర్, రమణ పాల్గొన్నారు.

సమీకృత వ్యవసాయంతో అధిక ఆదాయం



అవగాహన కల్పిస్తున్న ఏపీఎం ప్రసాదరావు

మందస: సమీకృత వ్యవసాయంతో అధిక ఆదాయం పొందవచ్చని సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్(సమీకృత వ్యవసాయం)పై శిక్షణ, అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ కుటుంబానికి 5 నుంచి 10 వ్యవసాయ, అనుబంధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయా కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 250 నుంచి 300 కుటుంబాలను ఐఎఫ్‌సీ క్లస్టర్‌గా ఎంపిక చేసుకుని, ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. సమీకృత వ్యవసాయం చేయడానికి గ్రామాల్లో ఎఫ్‌పీవో ద్వారా వ్యవసాయం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంవత్సరం పొడవునా ఆదాయం వచ్చేలా ప్రణాళికలను తయారు చేస్తున్నామని, ప్రతీ కుటుంబం కూడా అదేవిధంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. లైవ్‌స్టాక్‌కు సంబంధించి యూనిట్లు మెరుగ్గా ఉన్నాయని, ఆ దిశగా ప్రతీ రైతు ఆలోచించాలన్నారు. రైతులు పంట మార్పిడి చేయడం వలన మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో ఇన్‌చార్జి కిషోర్‌కుమార్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సవర కాంతమ్మ, కోశాధికారి బాలక విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

• అపూర్వ కలయిక



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1990-93 సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులంతా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని సుమారు 30 సంవత్సరాల తర్వాత అప్పటి డిగ్రీ కళాశాల ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం సమావేశయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకొని, నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. - ఇచ్ఛాపురం